క్లుప్తంగా

అంతర్జాతీయ రంగోత్సవ్ పోటీలకు లిఖిత రెడ్డి


బహుమతి అందుకుంటున్న లిఖిత రెడ్డి

ఇచ్ఛాపురం రూరల్: అంతర్జాతీయ రంగోత్సవ్ పోటీలకు వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి కుమార్తె లిఖితరెడ్డి ఎంపికైంది. ఈ మేరకు గురువారం ఈదుపురంలో పలువురు అభినందించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు మిషనరీ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లిఖిత రెడ్డి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆర్ట్స్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి అంతర్జాతీయ పోటీలకు అర్హత సంపాదించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సర్పంచ్ నర్తు వరప్రసాద్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు నర్తు ప్రేమ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్


మందస పోలీసులు సీజ్ చేసిన ట్రాక్టర్

కాశీబుగ్గ: మందస మండలం బాలిగాం రహదారి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను మందస పోలీసులు గురువారం పట్టుకున్నారు. వీరభద్ర గ్రామానికి చెందిన ట్రాక్టర్‌తో తాళ్లగురంటి గ్రామ సమీపంలో మహేంద్రతనయ నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా జాతీయ రహదారిలో బాలిగాం ఫ్లై ఓవర్ సమీపంలో మందస పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

కిటకిటలాడిన కాంప్లెక్స్


రద్దీగా టెక్కలి ఆర్టీసి కాంప్లెక్స్

టెక్కలి రూరల్: దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ గురువారం జనాలతో కిటకిటలాడింది. విద్యార్థులకు సెలవులు ప్రకటించడంతో సొంత గ్రామాలకు పయనం కావడంతో బస్సులు కిక్కిరిసిపోయాయి. పలాస, శ్రీకాకుళం, పాతపట్నం వంటి ప్రాంతాలకు వెళ్లే బస్సులు సంఖ్య పెంచాలని పలువురు కోరుతున్నారు.

గ్రామదేవతకు శఠగోపం బహూకరణ


శఠగోపం అందజేస్తున్న భవానీ స్వాములు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కేదారిపురం గ్రామదేవత రామచండి అమ్మవారి ఆలయానికి భవానీస్వాములు గురువారం శఠగోపం బహూకరించారు. దేవీ నవరాత్రులు పురస్కరించుకుని భవానీ సన్నిధానం వద్ద సర్పంచ్ నీలాపు సారధిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భవానీస్వాములు దల్లి హేమ, నీలాపు రత్నం, దువ్వు తేజా, నీలాపు పుణ్యావతి, పైలా గోపాల్ పాల్గొన్నారు.

చిరుపొట్ట దశలో పొటాష్ వాడకం మేలు


పొటాష్ లోపాన్ని రైతులకు వివరిస్తున్న ఏఓ దుర్గాప్రసాద్


కవిటి: బీలప్రాంతంలో వరినాట్లువేసి 90 రోజులు దాటి చిరుపొట్టదశకు చేరుకున్న పరిస్థితుల్లో పొటాష్ వినియోగంపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి బడగల దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం వరక, కుసుంపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించాలన్నారు. ఉద్యానశాఖ ఎంపీఈఓ లలితాకుమారి పాల్గొన్నారు.

దేవీ వైభవం


ఇచ్ఛాపురం రూరల్: తులసిగాంలో బాలాత్రిపుర సందరీదేవి అవతారంలో అమ్మవారు


ఇచ్ఛాపురం: కాళీమాత ఆలయ మండపంలో అమ్మవారు


కాశీబుగ్గ: సంత మైదానంలో టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో..


కోటబొమ్మాళిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం


ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి ఆలయంలో లక్ష్మీదేవికి 2008 చామంతులతో అలంకరణ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాల్లో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. గ్రామాల్లో ప్రత్యేకంగా రూపొందించిన మండపాల్లో దుర్గాదేవి విగ్రహాలను కొలువుదీర్చారు. విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


వజ్రపుకొత్తూరులో బాల త్రిపుర సుందరి అమ్మవారు


సోంపేట: పూజలందుకుంటున్న సోమపోలమాంబ అమ్మవారు


కంచిలి: పూజలందుకుంటున్న కంచమ్మతల్లి అమ్మవారు


కవిటి: రాజపురంలో మహిషాసుర మర్దనిగా అమ్మవారు


సంతబొమ్మాళి: బోరుభద్రలో పూజలందుకుంటున్న దుర్గాదేవి


కంచిలి: మఠం సరియాపల్లిలో దుర్గామాతను దర్శించుకుంటున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి


వజ్రపుకొత్తూరు రూరల్: దోకులపాడులో పూజలందుకుంటున్న అమ్మవారు


కాశీబుగ్గ : న్యూకాలనీలో పూజలందుకుంటున్న దుర్గాదేవి


కోటబొమ్మాళి : బొడ్డపాడు వద్ద అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో పూజలు చేస్తున్న మహిళలు


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం బస్టాండ్ కూడలిలో దుర్గాదేవి ఉత్సవ విగ్రహం


టెక్కలి: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో..


సంతబొమ్మాళి: నౌపడలో ఆకట్టుకుంటున్న సరస్వతి దేవి మండపం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టెక్కలి: టెక్కలి టౌన్–1 ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో తెంబూరు రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా, గ్యాస్ ఏజెన్సీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సోంపేట: కొర్లాం సబ్ స్టేషన్ పరిధిలోని బారువ, గొల్లగండి, సిహెచ్ గొల్లగండి, ఆర్.డబ్ల్యూ.ఎస్. పరిసర ప్రాంతాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

అంబరాన్నంటిన కొత్తమ్మతల్లి సంబరం

- ప్రత్యేక ఆకర్షణగా ఘటాల పండగ
- సుమారు ఐదు లక్షల మంది భక్తులు హాజరు


కొత్తమ్మ తల్లి ఆలయం వద్ద భక్తుల రద్దీ


ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

కోటబొమ్మాళి/టెక్కలి: కోర్కెలు తీర్చే కల్పవల్లి కోటబొమ్మాళిలోని కొత్తమ్మతల్లి జాతరకు భక్తులు పోటెత్తారు. చివరిరోజు గురువారం జరిగిన సంబరం అంబరాన్ని తాకింది. సాయంత్రం జరిగిన ఘటాలపండగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలాది మంది భక్తులు ఘటాలతో ఊరేగింపుగా ఒకేసారి వెళ్లడంతో గ్రామవీధులు జనసంద్రమయ్యాయి. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలూ చోటుచేసుకోలేదు. సుమారు ఐదు లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవదాయ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సంస్థ సహకారంతో 30 వేల మందికి అన్నదానం నిర్వహించారు. మజ్జిగ ప్యాకెట్లను సరఫరా చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

రక్తదానంతో స్ఫూర్తిగా నిలిచిన యువతులు



కాశీబుగ్గ: రక్తహీనతతో బాధపడుతున్నవారికి అండగా నవతరం సేవా సంఘం ఆధ్వర్యంలో కాశీబుగ్గ కేటీ రోడ్డులోని ఓ షాపింగ్ మాల్‌లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది రక్తదానం చేయగా అందులో 15 మంది యువతులు ఉన్నారని నవతరం సేవా సంఘం అధ్యక్షుడు మామిడి రవితేజ తెలిపారు. సేకరించిన రక్తాన్ని ప్రాణదాత బ్లడ్ బ్యాంకుకు అందజేశామని చెప్పారు.

ఎంపీడీఓలుగా బాధ్యతల స్వీకరణ


ఎస్.రమేష్‌నాయుడు


పైల సూర్యనారాయణ


వి.తిరుమలరావు

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు ఎంపీడీఓగా నడిమింటి రమేష్‌నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పలాస ఎంపీడీఓగా సేవలందించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎంపీడీఓకు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

కాశీబుగ్గ: మందస మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పైల సూర్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన వాయిలాపల్లి తిరుమలరావు కంచిలి మండలానికి బదిలీపై వెళ్లారు. కవిటి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన పైల సూర్యనారాయణ మందస మండలానికి బదిలీపై వచ్చారు. ఈయన గతంలోనూ పలాస ఎంపీడీఓగా సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

కంచిలి: కంచిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.తిరుమలరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మందస ఎంపీడీఓగా పనిచేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన వి.నీరజ కొత్తూరు మండలానికి బదిలీ అయ్యారు. ఎంపీడీఓ తిరుమలరావును సిబ్బంది ఆహ్వానించారు.

పోలవరం విద్యార్థుల ప్రతిభ


ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

టెక్కలి: స్వర్ణాంధ్ర–2047 పేరుతో ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో టెక్కలి మండలం పోలవరం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో విద్యార్థులు కె.జాహ్నవి, పి.దేవి, బి.లావణ్య తదితరులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఉప విద్యా శాఖాధికారి పి.విలియమ్స్, సోషల్ అసిస్టెంట్ పి.సిమ్మన్న తదితరులు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

సౌత్‌జోన్ పోటీలకు డొంకూరు విద్యార్థులు


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: సౌత్‌జోన్ అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం జె.సరోజని గురువారం తెలిపారు. గత నెల శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగిన కొన్న చిన్నారావు మెమోరియల్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో బి.భరత్ చంద్ర, టి.వినీత, టి.అన్విత, డి.అమృత ప్రతిభ కనబరిచారని చెప్పారు. వీరు ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులతో పాటు వ్యాయామాపాధ్యాయులు వజీర్ అహ్మద్‌ను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.

ఆదిత్యలో అంతర్జాతీయ సదస్సు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో డిసెంబర్ 4, 5 తేదీలలో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం, ఎన్ఐటీ రూర్కెలా సంయుక్తంగా ఇన్నోవేటివ్ ప్రొడక్ట్ డిజైన్ అండ్ ఇంటెలిజెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ సిస్టమ్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, కన్వీనర్ వై.రమేష్, డీన్‌లు ప్రసన్న, శ్రీరాములు, ఎం.జయంతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్‌పాస్ కౌంటర్‌కు సెలవు

టెక్కలి: ఆర్టీసీ ద్వారా విద్యార్థులకు జారీ చేస్తున్న బస్ పాస్‌లకు సంబంధించి సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ నేపథ్యంలో ఈ నెల 5, 6 తేదీలలో కౌంటర్‌లో సేవలు నిలిపివేస్తున్నట్లు డీఎం ఎస్.శ్రీనివాసరావు గురువారం తెలిపారు.

పారాలీగల్ వలంటీర్లకు నోటిఫికేషన్

సోంపేట: మండల పరిధిలో పారా లీగల్ వలంటీర్లుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ పి.భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డు టీచర్లు, రిటైర్డు గవర్నమెంట్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, ఎం.ఎస్.డబ్ల్యూ. స్టూడెంట్స్ అండ్ టీచర్స్, అంగన్‌వాడీ వర్కర్లు, డాక్టర్స్, స్టూడెంట్స్, లా స్టూడెంట్స్, నాన్ పొలిటికల్ ఎన్.జి.ఓ.లు, తదితర విభాగాల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

పారదర్శకంగా పంటకోత ప్రయోగాలు


మాట్లాడుతున్న తహశీల్దార్ మురళీమోహనరావు

కవిటి: మండలంలో 21 రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా నిర్వహించాలని తహశీల్దార్ బి.మురళీ మోహనరావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన శిక్షణ సమావేశంలో మండల సహాయ గణాంక అధికారి బి.మనోహర్ పంటకోత ప్రయోగాల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధి విధానాలను సచివాలయ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన శాఖ సహాయకులకు వివరించారు. మండలంలో 40 పంటకోత ప్రయోగాలు 10 యూనిట్లలో నిర్వహించనున్నట్టు ఏఎస్ఓ తెలిపారు. ఇందుకు సంబంధించి ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాల్లో సర్వే నంబర్లను ఆయా గ్రామాల వీఆర్‌ఓలు ధృవీకరించిన తర్వాత పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంపై మండల వ్యవసాయాధికారి దుర్గాప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను కాపాడుకుందాం


మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి మురళీకృష్ణంనాయుడు

ఇచ్ఛాపురం రూరల్: వన్యప్రాణులను కాపాడుకుందామని కాశీబుగ్గ అటవీశాఖ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణంనాయుడు అన్నారు. జాతీయ వన్య ప్రాణుల వారోత్సవాలు సందర్భంగా గురువారం తేలుకుంచి విదేశీ పక్షుల విడిది కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో తేలుకుంచి విదేశీ పక్షులకు నిలయంగా పేరు సంపాదించిందని, ప్రతి ఏడాది మన గ్రామానికి వస్తున్న ఈ పక్షులను కన్న బిడ్డల్లా కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, డీఆర్‌ఓ ఐ.రాము, బీట్ అధికారులు పి.భానుమూర్తి, దుర్గాదేవి, టి.వెంకటేశ్వరరావు, జోగారావు, ఎ.బాబూరావు, లక్ష్మణమూర్తి, సురేష్, పోలయ్యలు పాల్గొన్నారు.